క్లుప్తంగా

కారోబార్లకు త్వరలో తీపి కబురు అందిస్తాం



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుల్తానాబాద్: గ్రామపంచాయతీలో పని చేస్తున్న బిల్ కలెక్టర్లు, కారోబార్లకు, అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులకు త్వరలో తీపి కబురు అందుతుందని మంత్రి దయాకర్ రావు తెలిపారని కారోబార్ సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నకోటి వెంకటేశ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గట్టెపల్లి గ్రామం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ రావు, సర్పంచ్ అరుణజ్యోతి, పెద్దన్న, ఎంపీటీసీ శీలం శంకర్, నాయకులు మనోజ్‌గౌడ్, సతీశ్, తదితరులున్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

ముత్తారం: మండలంలోని లక్కారంలో శ్రీ కోదండ రామాలయంలో సోమవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బొజ్జ సురేందర్, సరోజన దంపతులు విగ్రహాన్ని అందజేసి, ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, ఎంపీటీసీ ఒద్ది తిరుమల, మండల రైతుబంధు అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమించారని ఫిర్యాదు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రంగాపూర్‌లోని సర్వే నెంబరు 296లో గల ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఆయన సతీమణి పుష్పలత, మరో ముగ్గురు అక్రమంగా ఆక్రమించుకున్నారని సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆక్రమణకు గురైన భూములను వెంటనే స్వాధీనం చేసుకొని అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ గోరక్షక్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేశ్ పలువురు కోరారు. జాపతి రాజేశ్ వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేశ్, నక్క శ్రీనివాస్, పిట్ట వినయ్ ఉన్నారు.

వినతిపత్రం అందజేత

గోదావరిఖని: వేతన ఒప్పంద ఏరియర్స్ వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం గని అధికారికి ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ వినతిపత్రం అందజేశారు. జీడీకే-11గనిలో జరిగిన కార్యక్రమంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందం పూర్తై నాలుగు గడిచినా వేతన ఏరియర్స్ చెల్లింపుపై క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. నాయకులు గుండెటి మల్లేశం, ప్రసాద్, రాయనర్సు, సంపత్, మురళి తదితరులున్నారు.

భగవద్గీత గ్రంథంపై ప్రచారం

ధర్మారం: మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో భగవద్గీత గ్రంథాలను ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు ఆర్ రాజు, సభ్యులు రాకేశ్, రాజు, వేణుగోపాల్, సంధ్యారాణి, శ్రీ దీప్తి, ప్రవీణ్, ఉమ, అనుతేజ్, నాగిరెడ్డి, రవళి, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నిరసన

రామగుండం: నూతన పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ సోమవారం రామగుండం రైల్వేస్టేషన్ సీఅండ్‌డబ్ల్యూ షెడ్, రైల్వేస్టేషన్ ఎదుట కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై వేర్వేరుగా రెండు సంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సీఅండ్ డబ్ల్యూ షెడ్ నుంచి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి రైల్వేస్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ రైల్వే ఆర్ఓహెచ్ షెడ్ ఎదుట తమ యూనియన్ పతాకంతో నిరసన తెలిపారు. సంఘ్ ప్రతినిధులు సంపత్‌కుమార్, అజ్మీరా వీరన్ననాయక్, శ్రీధర్, విజయ్‌కుమార్, అనిల్‌కుమార్, లింగమూర్తి, మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు స్వామి, రామారావు, తదితరులున్నారు.

నేడు ఎల్లమ్మ బోనాలు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో మంగళవారం గౌడసంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలను నిర్వహిసన్తున్నట్లు గౌడసంఘం అధ్యక్షుడు భూసారపు నర్సయ్య గౌడ్ తెలిపారు.

భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి

జూలపల్లి/ రామగుండం/ కమాన్‌పూర్/జ్యోతినగర్/కాల్వ శ్రీరాంపూర్/సుల్తానాబాద్/యైటింక్లయిన్ కాలనీ/ఫెర్టిలైజర్ సిటీ/ముత్తారం/పాలకుర్తి/రామగిరి/గోదావరి ఖని టౌన్ : పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో సోమవారం నాగుల పంచమిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచే పుట్టలో పాలుపోసి పసుపు, కుంకుమ, గోధుమ, పిండి, నెయ్యి కలిపిన నైవేద్యాలు, నువ్వుల పిడిసెలు, కోడిగుడ్లు, కొబ్బరికాయలు సమర్పించారు. నాగేంద్రుడు, సుబ్రహ్మణ్యస్వామిగల ఆలయాల్లో అభిషేక, అర్చనలు చేసి, జ్యోతులు వెలిగించారు. పలు ఆలయాల్లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు.





కాల్వశ్రీరాంపూర్‌లో నాగదేవతకు పూజలు చేస్తున్న భక్తులు



కమాన్‌పూర్‌లో పుట్ట మద్ద ..



జ్యోతినగర్ : పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

సుల్తానాబాద్ : పట్టణ సుందరీకరణకు సీఎం కేసీఆర్ నిధులు కేటాయించడం హర్షణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గతంలో రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసి పట్టణంలో రహదారులను సీసీరోడ్లుగా మార్చారని, రూ.2 కోట్లతో శ్రీరాంపూర్ రహదారి, పూసాల రోడ్ల అభివృద్ధి, రూ.5 కోట్లతో పట్టణంలో ముఖ్య కూడళ్ల సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, మాజీ ఏఎంసీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, ముత్యం రమేశ్ గౌడ్, తిప్పారపు దయాకర్ సూర శ్యామ్, సాజిత్, ఈలే రావు, ముత్యాలు, మియాపురం శ్రీనివాస్, రవి, ఓదెలు, పలువురు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమానికి వైఎస్సార్ కృషి'



సమావేశంలో మాట్లాడుతున్న సూర సమ్మయ్య

పాలకుర్తి: దివంగత నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల, పేదలకు భూపంపిణీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నదని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సోమవారం బసంత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేశోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు జీవో 58, 59 ను తీసుకువచ్చి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని, ఉచితంగా పట్టాలిస్తామని తెలిపి 125 గజాలకు మాత్రమే ఉచితమని, ఎక్కువ విస్తీర్ణం కలిగిన వారికి నోటీసులు పంపించి వారిని ఆర్థికంగా దోచుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిరుపేదలకు ఉచితంగా భూమి పట్టాలు అందించారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలకు ఉచితంగా పట్టాలు అందించాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామన్నారు. సమావేశంలో కేశోరాం కాంట్రాక్ట్ కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు తలారీ శంకర్, భూతగడ్డల రమేశ్, గండికోట వెంకటేశ్, సంపంగి సంతోశ్, శంకర్, రాజేశం, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేజిక్ రాజాకు 'వేదిక వాచస్పతి' అవార్డు



మేజిక్ రాజా

కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలీ, వ్యాఖ్యాత, కళాకారుడు మేజిక్ రాజా 'వేదిక వాచస్పతి' అవార్డుకు ఎంపికయ్యాడు. ప్రపంచ జానపద కళల దినోత్సవం, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవం సందర్భంగా కరీంనగర్ ఫిలిం భవన్‌లో మంగళవారం నిర్వహించే కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నట్లు అకాడమీ అధ్యక్షుడు జి.కృపాదానం ఓ ప్రకటనలో తెలిపారు. దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హాజరైన నాలుగు బహిరంగ సభలకు రాజా వ్యాఖ్యాతగా వ్యవహరించా రు. కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిధా రెడ్డి రచనలో రవీంద్రభారతిలో ప్రదర్శితమైన మూడు నృత్య రూపకాలకు వ్యాఖ్యాతగా సాహితీవేత్తలు, కళాభిమానులను అలరించా రు. ఉత్తరా ఖండ్‌లోని హరిద్వార్, మహారాష్ట్రలోని ముంబ య్ లో జరిగిన సాంస్కృతిక కా ర్యక్రమాల్లో కళా ప్రదర్శనలతో పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. రాజా అ వా ర్డుకు ఎంపికవడంపై ఉమ్మడి జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమసంఘం, తెలంగాణ యూ ట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నియర్ అండ్ డి యర్, గోదావరి సరిగమల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ సంబరాలు

పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించడంతో సోమవారం బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఆయా మండలాల్లో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరుకంటి చందర్, మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధుకర్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించగా బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. -సాక్షి నెట్‌వర్క్



మంథని : బైక్ ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జూలపల్లి: బాణసంచా కాలుస్తున్న నాయకులు



సుల్తానాబాద్: ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి మొక్క అందిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సునీత



పాలకుర్తి : కన్నాల టోల్‌ప్లాజా వద్ద సంబరాలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముత్తారం : సంబరాల్లో పాల్గొన్న పార్టీ నాయకులు

శ్రీధర్‌బాబు కుటిల రాజకీయాలు మానుకోవాలి

పాలకుర్తి: ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కుటిల రాజకీయాలు మానుకోవాలని, లేదంటే బీసీలు తగిన గుణపాఠం చెబుతారని మండల బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. సోమవారం బసంత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ టికెట్ పుట్టమధుకు రాదంటూ మంథని నియోజకవర్గంలో అసత్య ప్రచారానికి తెరలేపడంతో పాటు బీఆర్ఎస్‌లోని కొంతమంది బీసీలతో ప్రెస్‌మీట్‌లు పెట్టించి అసమ్మతిని రగిలించే ప్రయత్నం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. అనంతరం కన్నాల టోల్‌ప్లాజా, బసంత్‌నగర్ బస్టాండ్, జీడీనగర్‌లో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. కన్నాల సింగిల్‌విండో వైస్ చైర్మన్ కుడిక్యాల సురేశ్, మాజీ చైర్మన్ మల్క రామస్వామి, సీనియర్ నాయకులు గోపాల్, ఎంపీటీసీ అతిఖ్, నాయకులు బండారి కిరణ్, లక్ష్మణ్, ఎండీ. ఫయాజ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మధును ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం

రామగిరి : నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్ చేసిందేమీ లేదని కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. సెంటినరీకాలనీలో మాట్లాడుతూ.. మంథని బీఆర్ఎస్ అభ్యర్థిగా పుట్ట మధును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మంథనిలో చేసిన అభివృద్ధి ఏమిలేదన్నారు. పుట్ట మధు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్, పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, కుమార్ యాదవ్, ఆశా కుమా రి, గౌతం శంకరయ్య, బుద్దె ఉదయ్, బంకు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం



రాజమల్లు

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల శాఖ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సబ్బని రాజమల్లు నియామకమయ్యారు. ఈమేరకు పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్ రాజమల్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. సోమవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు, మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ నియామక పత్రాన్ని పార్టీ కార్యాలయంలో అందజేశారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



పూజలు నిర్వహిస్తున్న నాయకులు

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ధ్వజస్తంభం, నవగ్రహ విగ్రహాలు ప్రతిష్ఠాపన అర్చకులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మనాలి రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్, టీబీజీకేఎస్ నాయకులు మిరియాల రాజిరెడ్డి పాల్గొని పూజలు చేశారు. సర్పంచ్ స్వరూప రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ మేకల రాజ్‌కుమార్, తదితరులున్నారు.

'లారీ ఓనర్ల సమస్యలు పరిష్కరించాలి'

సుల్తానాబాద్ : లారీ ఓనర్ల సమస్యలు పరిష్కరించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కోరారు. మండలకేంద్రంలోని పూసాలలో నిరసన తెలుపుతున్న లారీ ఓనర్లకు మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి, శ్రీరాంపూర్ ఓదెల మండలాలకు చెందిన యువకులు లారీలపై ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తుంటే రైస్ మిల్లర్ల యజమానులు ఓనర్ల పొట్ట కొడుతున్నారన్నారు. బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ పటేల్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు గోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అనిల్, అసెంబ్లీ కోశాధికారి ఎండీ రియాజ్, మండల కోశాధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

పెద్దపల్లిరూరల్: సెకండ్ ఏఎన్ఎంల ఉద్యోగాలను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రి వద్ద సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన దీక్షాశిబిరాన్ని సోమవారం సందర్శించి నిరసన తెలిపారు. నాయకులు, తదితరులున్నారు.

విజయవంతం చేయండి

మంథని: ఈనెల 23న అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పెద్దపల్లి నందన గార్డెన్‌లో నిర్వహించే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుత పర్వతాల్ యాదవ్ కోరారు. ఉత్సవాలకు జిల్లాలోని యాదవులంతా పాల్గొనాలని కోరారు.

యైటింక్లయిన్‌కాలనీ: అఖిలభారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేశ్ యాదవ్ పిలుపునిచ్చారు. జిల్లాలలోని పార్టీలకు అతీతంగా యాదవ కుల బాంధవులు, యువత, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజాప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పరామర్శ

జూలపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాచాపూర్ గ్రామానికి చెందిన గండు సంజీవ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య పరామర్శించారు. మృతికిగల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, కోరెపు సంపత్, వేణు, అమరగాని సాయి, సంపత్, బాబు, తదితరులున్నారు.

బీజేపీ గెలుపునకు కృషిచేయాలి

- మహారాష్ట్రలోని తుల్జాపూర్ ఎమ్మెల్యే జగదీష్ పాటిల్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రానాసింహ జగదీష్ పాటిల్

పాలకుర్తి: నియోజకవర్గంలో బీజేపీ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని మహారాష్ట్ర ఎమ్మెల్యే రానాసింహ జగదీష్ పాటిల్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కుక్కలగూడుర్‌లో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాన్నారు. గ్రామానికి చెందిన తిమ్మని చంద్రమౌళి, దాదాపు 60 మంది యువకులు ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, రాష్ట్ర నాయకులు సోమారపు అరుణ్‌కుమార్, వడ్డేపల్లి రాంచందర్, పార్టీ మండలాధ్యక్షుడు పత్తి సంజీవ్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం..

జ్యోతినగర్: తెలంగాణలో బీజేపీ అధికారంలో రావడం ఖాయమని మహారాష్ట్ర తుల్జాపూర్ ఎమ్మెల్యే జగదీష్ సిన్హా అన్నారు. ఎన్టీపీసీ రామగుండం(మల్కాపూర్ మండలం) అన్నపూర్ణకాలనిలో ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణతో కలిసి ఇంటింటికీ కమలం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మల్కాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్ అతిథులకు శా లువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, వడ్డేపల్లి రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా కృషిచేయాలి

కమాన్‌పూర్: కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ అన్నారు. ప్రవాసి ఎమ్మెల్యే సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్‌రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ నాంపల్లి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ 23, 24న ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలు

రామగుండం: అంతర్గాం మండలకేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఈనెల 23, 24వ తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పి.సంపత్‌రావు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు పీఈటీ సోమశేఖర్ పేర్కొన్నారు. 6-10వ తరగతి విద్యార్థులు ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.

✦ టూల్‌బాక్స్‌లు ఏర్పాటు చేయాలి

రామగుండం: రైలింజన్‌లోనే లోకోపైలట్లకు చెందిన టూల్స్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలని, ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ రామగుండం బ్రాంచ్ చైర్మన్ సీహెచ్.రవి అన్నారు. సోమవారం రైల్వేస్టేషన్ ఒకటో ప్లాట్‌ఫారంపై ఉన్న క్ర్యూ బుకింగ్ కార్యాలయం ఎదుట లోకో పైలెట్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ లోకో పైలెట్లు విధుల్లో చేరేముందు ఎలాంటి టూల్స్‌తో వెళ్లొద్దని, ఇప్పటికే ప్రతీ లోకో పైలెట్‌కు సమాచారం అందించామన్నారు. లోకో పైలెట్లు తదితరులున్నారు.

✦ నిర్వాసితులతో ఆందోళన చేస్తాం

రామగుండం: ఎల్లంపల్లి నిర్వాసితుల పునరావాస ప్యాకేజీ జాబితాలో 2019లో ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు ఇటీవల సిద్ధం చేసిన జాబితాలో లేకపోవడం అన్యాయమని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహేశ్ అన్నారు. 2019లో లబ్ధిదారుల జాబితా సిద్ధమైన తర్వాత చెల్లింపుల్లో జాప్యం జరగడం, కొవిడ్‌తో చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ జాబితా కాదని కొందరు అధికార ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై వారి అనుచరుల పేర్లను జాబితాలో చేర్చినట్లు ఆరోపణలున్నాయి. ముర్మూర్, ఎల్లంపల్లిలో 348 మందికి ప్రస్తుత జాబితాలో 264, పాట్యాలలో 130 మంది ఉండగా ప్రస్తుత జాబితాలో 334కు పెరిగారు. జాబితా సేకరించి నిర్వాసితులతో ఆందోళన చేపడతామన్నారు.

✦ జగిత్యాలకు 25 నిమిషాలకో బస్సు

గోదావరిఖని టౌన్: గోదావరిఖని, పెద్దపల్లి నుంచి జగిత్యాలకు ప్రతి 25 నిమిషాలకో బస్సు నడపనున్నట్లు గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. పెద్దపల్లి నుంచి ధర్మారం వరకు, జగిత్యాల నుంచి ధర్మారం వరకు గతంలో 45 నిమిషాలకోసారి నడిచేవని, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గోదావరిఖని, జగిత్యాల డిపోకు చెందిన బస్సులను ఈ నెల 23 నుంచి 25 నిమిషాల ఫ్రీక్వెన్సీతో ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు బస్సులు నడిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

✦ కలెక్టర్‌కు ఫిర్యాదు

కాల్వశ్రీరాంపూర్: దళిత బంధు పథకంలో అవినీతి చోటు చేసుకుంటుందని పెగడపల్లి గ్రామానికి చెందిన ఆసంపల్లి రమేశ్, దళితులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. నరహరి, కె ప్రశాంత్, స్వరూప, జ్యోతి, యాదగిరి, మొగిలి, రాజమల్లు, ఆనంద్, భిక్షపతి తదితరులున్నారు.

✦ ముసాయిదా జాబితా ప్రదర్శించాలి

మంథని: నియోజకవర్గంలోని ముసాయిదా ఓటర్ల జాబితాను సంబంధిత బీఎల్‌ఓల పరిధిలో ఆయా గ్రామపంచాయతీలు, పోలింగ్ కేంద్రాల్లో పబ్లిష్ చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమ నాయక్ ఆదేశించారు. సోమవారం మంథనిలోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ముసాయిదా ఓటర్ల జాబితాను తహసీల్దార్లకు అందజేశారు.

✦ ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఎలిగేడు: మండలంలో పద్దెనిమిది ఏళ్ల నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ స్వర్ణ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 26, 27న, సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉన్నందున బీఎల్వోలు అర్హులైన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు శైలజ, రజిత, బీఎల్వోలు పాల్గొన్నారు.

✦ సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

రామగిరి : బీఎల్వోలు విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని తహసీల్దార్ రాంచందర్ రావు ఆదేశించారు. తహసీల్ కార్యాలయంలో బీఎల్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 26, 27న, సెప్టెంబర్ 2,3న స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

✦ పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలి

సుల్తానాబాద్ : సిబ్బంది పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు కాలనీలను సందర్శించారు. కలుషిత నీటితో ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు. అనంతరం హరితహారంలో భాగంగా నర్సరీని పరిశీలించారు.